

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

సోమవారం 19, మే 2025 పేజీలు - 8




# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. ఆదివారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు, శివారెడ్డి గూడెం దంతూరు పురపాలక కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ధాన్యం తేమ శాతం వచ్చిన తరువాత కూడా ధాన్యాన్ని కాంట వేసి లోడింగ్ చేసి రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని సూచించారు. జిల్లాలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది తలెత్తకుండా అధికారులు చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపడా హమాలీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి సెంటర్‌లో రైతులకు త్రాగునీరు, రైతులు ఉండడానికి టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్వై వెంకట్ రెడ్, డిఅధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ఆగస్టు మాసంతానికి బెట్టే తండా ఎత్తిపోతల పథకం పూర్తి



## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఆగస్ట్ మాసంతానికి హుజుర్‌నగర్ నియోజకవర్గం పాలకీడు మండలంలోని బెట్టే తండా ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇది పూర్తి అయితే బెట్టే తండా, పాడే తండా, సజ్జాపురం తదితర గ్రామాలకు చెందిన 2,041ఎకరాలు సస్యశ్యామలంగా మారుతాయని ఆయన చెప్పారు. ఆదివారం సాయంత్రం ఆయన పాలకీడు మండలంలోని బెట్టే తండా వద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకంతో పాటు అదే మండలంలోని జాన్ పహాడ్ ఎత్తిపోతల పథక నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నీటి లభ్యత ఉన్న ప్రతీ చోట ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి కొత్త ఆయకట్టును సాగిలోకి తేవాలి అన్నది ప్రభుత్వ సంకల్పంగా పెట్టుకుని ముందుకు పోతున్నామన్నారు. అందులో భాగంగానే మూసి నీటితో బెట్టే తండా వద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నామన్నారు. 2,176 మంది రైతాంగానికి లబ్ది చేకూర్చనున్న ఈ ఎత్తిపోతల పథకం మీద ప్రభుత్వం 33.83 కోట్లు ఖర్చు పెడుతుందన్నారు. అంటే ఒక్కో ఎకరాకు లక్షా 66 వేలు ఖర్చు పెట్టి కొత్త ఆయకట్టును సేద్యంలోకి తెస్తున్నట్లు ఆయన వివరించారు. పైగా ఈ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే లబ్దిపొందేది పెద్ద సంఖ్యలో గిరిజన రైతులని ఆయన చెప్పుకొచ్చారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు గాను ఇప్పటికే భూసేకరణ పూర్తి చేసి భూ నిర్వాసితులకు నగదు చెల్లించినట్లు ఆయన తెలిపారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ఆగస్టు మాసంతానికి నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

అంగరంగ వైభవంగా జరిగిన

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో నరసింహ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం ఆలయంలోని వేద పుష్కరిణి వద్ద కొలువైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష్మి మంటపంలో లోక క్షేమాన్ని కాంక్షిస్తూ సుదర్శన నరసింహ ఇష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# అఖిలపక్ష నాయకులతో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మోటకొండూరు మండలం కేంద్రంలో అన్ని పార్టీ ముఖ్య నాయకులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మోటకొండూరు మండలం అభివృద్ధి, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మూట కొండూరు మండలంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపి, టీడీపీ, సిపిఎం సిపిఐ పార్టీల, జేఏసి నాయకులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయలు నిర్మాణం చేయలనే లక్ష్యంతో, ప్రభుత్వ స్థలం ఎక్కడ ఉందొ అధికారులు సర్వే చేసి రిపోర్టు అందజేయాలని, దీని ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం చేయడం జరుగుతుందని తద్వారా ప్రజాలకు పాలన సజావుగా కొనసాగుతున్నారు.



# మాజీ కౌన్సిలర్ గురవయ్యగౌడ్ మృతి బాధకారం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 27 వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ యరగాని గురవయ్యగౌడ్ మృతి బాధకరమని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన గురవయ్యగౌడ్ మృతదేహాన్ని ఆదివారం ఐఎన్‌టియూసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియూసి నియెజకవర్గ అధ్యక్షులు బెల్లకొండ గురవయ్యగౌడ్, మండల అధ్యక్షులు మేళ్లచెర్వు ముక్కంటి, చిట్యాల అమర్‌నాధ్‌రెడ్డి, కోలపూడి యోహాన్, మన్సూర్ ఉద్దీన్,ఐల వెంకన్నగౌడ్‌లు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

***హుజూర్‌నగర్ రూరల్ ః*** మున్సిపాలిటి పరిధిలోని 27వ వార్డు మాజీ కౌన్సిలర్




యరగాని గురవయ్యగౌడ్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడం జరిగింది.గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదా, మాజీ డిసిసి జిల్లా నాయకులు మన్సూర్‌అలీ, గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండు రామాంజీగౌడ్, బెల్లంకొండ వెంకయ్య, రజాక్‌బాబా, పాలుగోని గురవయ్యలు గురవయ్యగౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# గ్రంథాలయ పార్టుటైం సిబ్బందికి వేతనాలు పెంచాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలోని ప్రభుత్వ గ్రంథాలయాలలో పనిచేస్తున్న పార్టుటైం స్వీపర్స్‌ల వేతనాలు పెంచేందుకు కృషి చేయాలని టిఎన్‌జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్‌హుస్సేన్‌ను ఆదివారం పార్టుటైం స్వీపర్స్ కలసి వినతిపత్రం అంద చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థనే నమ్ముకుని గత 25 సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని, ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేలతో కుటుంబాన్ని పోషించడం చాలా భారంగా ఉందని వారు వాపోయారు. ఇప్పటికైన తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి వేతనాలను పెంచి తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు ముజీబ్ హుస్సేన్‌ను వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు శాగంటి అయోధ్య, పార్టుటైం స్వీపర్స్ రాష్ట్ర అధ్యక్షులు పిట్ట హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కస్తాల మధు, ఉపాధ్యక్షులు సయ్యద్ సలీం, అంకుష్‌కుమార్, కోశాధికారి కంభంపాటి మధుసూదన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై రెండు ఎద్దులు మృతి



నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యుత్ ఘాతానికి గురై రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని యడవల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత రైతులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకా రం యడవెల్లిలోని ఏనెకుంటలో మేతకు వెళ్లిన మున్న గంగమల్లు, భయ్య గంగయ్య లకు చెందిన చెరొక ఎద్దు ఒక్కసారిగా పొట్లాడుకోవడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. వీటి విలువ 1,50,000 రూపాయలు ఉంటుందని ఆర్థికంగా నష్టపోయిన రైతు కుటుం బాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని భాదిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# మెరుగైన నీటి సరఫరా చేయిస్తాం

## - పంగరెక్క స్వామి



భువనగిరి, మేజర్‌న్యూస్ : మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని ఉద్దేశ్యంతో గత ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశయాన్ని నీరు గర్భాలని సంకల్పంతో స్లామ్ ఏరియాలో గతంలో మంజూరైన పైపు లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయక నిర్లక్ష్యం చేస్తు పేద ప్రజలకు నీటి సరఫరా చేయలేక పోయింది. ఈ ప్రభుత్వం అని తాజా మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి వాపోయారు. స్థానిక 8వ వార్డులో అప్పట్లో మంజూరైన పైప్ లైన్ పనులు సమీక్షిస్తు మాట్లాడారు స్లామ్ ప్రాంతంలో ఎక్కువగా దళిత బడుగు బలహీన వర్గాల వారు నివసించే ప్రాంతంలో మెరుగైన నీటి సరపరా కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఏది ఏమైనా 8వ వార్డు ప్రజల కోసం మౌలిక సదుపాయాలు కల్పించడం నా బాధ్యతగా భావిస్తూ నీటి సరఫరా చేయిస్తాం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సబితా గోపాల్, పాషా పర్శరా ములు, గిరి, త్రిమూర్తి శంకర్, శ్యామల, శ్రీనివాసరెడ్డి, శివ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధాన డ్రైనేజీ కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ ః పట్టణం లోని ప్రధాన డ్రైనేజీ కాల్వను, పెరిగిపోయిన చెట్లను, చెత్తాచెదారాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ నిధుల్లో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల రూపాయలు కాలువల శుభ్రానికి మంజూరు చేశారు కానీ ఎలాంటి మార్పు లేదని గత 15 సంవత్సరాల నుండి పెరుగుతున్న పెద్దపెద్ద చెట్లు కూడా కాల్వల్లో ఉండటం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. గ్రేడ్ వన్‌గా ఉన్న మున్సిపాలిటి అభివృద్ధిలో మాత్రం చాలా వెనుకబడిపోయామని అన్నారు. అతి త్వరలో వీటిన్నంటికి తగిన పరిష్కారం చేసి మున్సిపాలిటిగా ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ప్రముఖ నాయకులు

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని చలమారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా చేయడం జరిగింది. అనుముల మండలం చలమారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంత మంచి రాతి ఆలయం నిర్మించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా అని ఆయన అన్నారు. అంతే కాకుండా ఆలయ నిర్మాణంలో కులాలకు పార్టీలకు అతీతంగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించినటువంటి గ్రామ ప్రజలను గ్రామ పెద్దలం దరినీ అభినందించడం జరిగింది, అంతేకాకుండా గ్రామ అభివృద్ధిలో కూడా పార్టీలకు కులాలకు అతీతంగా ముందుకు రావాలని చలమారెడ్డిగూడెం అభివృద్ధిలో అందరూ కూడా ఇదేవిధంగా పాల్గొని సహకరించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, అనుముల మండలం పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి రావుల చినబిక్షం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి రావుల రాంబాబు యాదవ్, నల్గొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, హజారి గూడెం మాజీ సర్పంచ్ కుంటి గొర్ల శ్రీనివాస్ యాదవ్, రామాలయ భక్తులు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు. మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్య నభ్యసించిన (1999- 2000 బ్యాచ్) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు పునాదులు వేసిన ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, పూర్వ కరస్పాండెంట్ బొక్క వీరారెడ్డి,నాటి ఉపాధ్యాయులు మండలి సోమిరెడ్డి, మంజుష, రేపాక లింగయ్య, ఉపేందర్, విజయ, నిర్మల, విద్యార్థులు చంద్రశేఖర్ రెడ్డి, భవాని, కార్తిక, శోభ, సంధ్య, కృష్ణ, అనంతల శ్రీనివాస్, బద్దం ప్రశాంత్ రెడ్డి, చూడి విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***భువనగిరి :*** ఆదివారం రోజున విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గ్రామం చాడ మండలం మూటకొండు భువనగిరి యాదాద్రి జిల్లా జడ్పీహెచ్ఎస్ స్కూల్ పూర్వా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈ ఫంక్షన్ హాల్లో ఏకే లాండ్స్ అండ్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు రాములు యాదిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులుగా ఉన్నటువంటి బాలగంగాధర్ రెడ్డి హాజరైనారు, మరియు విద్యార్థులు మహేష్, కృష్ణ, కుమార్ రెడ్డి,ఈసాక్, మురళి, కంది వెంకట్రాంరెడ్డి, సుమిత,అలివేల, విజయలక్ష్మి,విజయ, ముంతాజ్, రాజయ్య, శ్రీశైలం, అంజిరెడ్డి, మదర్, తోటి విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



## షటిల్ బస్సులను యధావిధిగా నడపాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : దిల్‌సుఖ్ నగర్ నుండి చిట్యాల వరకు గత మూడు రోజులుగా నడుస్తున్న షటిల్ బస్ సర్వీస్ వల్ల ప్రజలకు చాలా ఉపయో గకరమని వాటిని నిలువ రించడం సరికాదని కాం గ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం దిల్‌సుఖ్‌నగర్ నుండి చిట్యాలకు మూడు షటిల్ బస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. అయితే నల్గొండ జిల్లాకు చెందిన ఆర్టీసీ అధికారులు అట్టి సర్వీసులు జిల్లాలో నడప వద్దని అడ్డుకోవడంతో విషయం తెలిసిన ఆయన వెంటనే స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వీరేశం వెంటనే స్పందించి సమస్య గురించి ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడి షటిల్ బస్సుల సర్వీస్ లను యధాతధంగా నడిచేలా చర్యలు తీసుకు న్నాడు. దీంతో సమస్య పరిష్కారం కావడంతో పాటు నిత్యం చిట్యాల నుండి హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఈ బస్సులు ఉంటాయని ఆయన అన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

నూతనకల్, మేజర్‌న్యూస్ : రేపు అనగా 20-05-2025 మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం1గంట వరకు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గల శ్రీ మాతా డయాగ్నొస్టిక్ సెంటర్, పాలిక్లినిక్ యందు లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నూతనకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ఏలేటి నారాయణ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ లయన్స్ కంటి హాస్పటల్ వైద్య బృందం సూర్యాపేట వారి సౌజన్యంతో నిర్వహించు ఈ శిబిరములో ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి లయన్స్ కంటి హాస్పిటల్ సూర్యాపేట నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించబడునని ఈ సదావకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ లయన్ బందు కృష్ణయ్య, కోశాధికారి లయన్ నాగం సుధీర్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ లయన్ సాబాది వెంకటరెడ్డి, లయన్ షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జగదేపూర్ చౌరస్తా ఆర్కే హాస్పిటల్ పక్కన శ్రీ రుద్ర స్కిన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ చర్మ వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ పరీక్షలు చేసి అనంతరం ఉచితంగా తగిన మందులు అందజేశారు. రాబోయే కాలానికి అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పట్టణ, పరిసర ప్రాంతాల దాదాపు 80 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో నిత్యారాధనలు

### యాదాద్రిలో భక్తజన సందోహం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : వరుస వేసవి సెలవులు కావడంతో ఆదివారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆలయంలో స్వామి అభిషేక పూజల్లో, నిత్యకల్యాణంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది.

## రైతులకు సబ్సిడి పై జీలుగ జనుము విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : రైతులకు 50 శాతం రాయితీపై పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతగా జీలుగ 166 బ్యాగులు, జనుము 25 బ్యాగులు వచ్చాయని తెలిపారు.జీలుగ విత్తనాలు 30 కిలోల సంచికి రూ.4,275 ఉంటుందని దీనిలో సబ్సిడీ రూ.2137.50 పోను మిగతా రూ.2137.50 రైతు చెల్లించాలని,జనుము విత్తనాలు 40 కిలోల సంచికి రూ.5,020 ఉంటుందని దీనిలో సబ్సిడీ రూ.2,510 పోను మిగతా రూ.2,510 రైతు చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (కో ఆపరేటివ్ బ్యాంక్)కు వెళ్లి రైతు తమ ఆధార్ కార్డు, భూమి పాసు పుస్తకాల జీరాక్స్ లు సమర్పించి కొనుగోలు చేసుకోవాలనీ కోరారు.

## ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యులుగా తీర్పారి వెంకటేశ్వర్లు



### - ఎన్నికల సంస్కరణల కొరకై దేశవ్యాపిత సంతకాల సేకరణ

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఎలక్ట్రోల్ సంస్కరణల కొరకు దేశ వ్యాప్తంగా 5 కోట్ల యువతి యువకుల సంతకాల సేకరణకు ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపునిచ్చింది. ఈనెల 15 నుండి 18 వరకు తిరుపతి పట్టణంలో జరిగిన ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల సందర్భంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. అదేవిధంగా నవంబర్ నెలలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు యూత్ మార్చ్ చేపట్టనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుండి 600 ప్రతినిధులతో నాలు గు రోజులపాటు సుదీర్ఘ చర్చల అనంతరం నూతన కౌన్సిల్‌ను ప్రకటించారు. 105 మందితో జాతీయ కౌన్సిల్ ప్రకటించగా 40 మందితో జాతీయ వర్కింగ్ కమిటీని సూచించగా నూతన కమిటీని ఎన్నుకొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి 6 మంది సభ్యులతో జాతీయ సమితికి అవకాశం కల్పించగా అందులో నల్గొండ జిల్లా ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తీర్పారి వెంకటేశ్వర్లును జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికైన తీర్పారి వెంకటేశ్వర్లుకి మండల వ్యాప్తంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## వెదిరే మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ వెదిరే మేఘారెడ్డి,వెదిరే శ్రీనివాస్ రెడ్డి, వెదిరే విజేందర్ రెడ్డిల తండ్రి వెదిరే మధుసూదన్ రెడ్డి అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డిలు ఆదివారం కొంపెల్లిలోని వెదిరే బ్రదర్స్ నివాసానికి వెళ్లి వెదిరే మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సూరిగి నరసింహ గౌడ్, లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో



భువనగిరి, మేజర్‌న్యూస్ : మున్సిపల్ పట్టణంలోని సీతానగర్ లోని నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో అక్కడి ప్రజలకు ఇబ్బందులు జరగకుండా భవిష్యత్తులో కూడా ఇబ్బందులుకు గురికాకుండా కాకుండా పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ 20 కిలోమీటర్ల పైప్ లైన్ వేసే పనుల్లో భాగంగా పైప్ లైన్ నిర్మాణం ఏర్పాటు చేయడం జరుగుతుంది అదేవిధంగా బ్రోకెన్ పోల్స్ తీసేసి కొత్త కరెంటు స్తంభాలను పట్టణ ప్రజల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం అమృత్ 2015 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ ప్రగతి నగర్లో, సింగన్నగూడెంలో 15 లక్షల లీటర్లు, 3లక్షల లీటర్లు రాయగిరి ప్రజల సౌకర్యార్థం నీటి సమస్య తీర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 20% బోనగిరి పురపాలక సంఘం 30% నిధులతో ప్రాంతాల్లో ఉన్న అభివృద్ధి పనులను అమృత్ 2.ఓ పథకం కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల బాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన పథకంలో మేము ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగానే కాలనీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి చొరవతో నిధులు మంజూరు చేయ డంతో వాటర్ ట్యాంక్, నూతన పైప్ లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన్నట్లు బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయ కాలనీలో ప్రారంభించిన పనులను పరిశీ లించిన అనంతరం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అంశాలు గాలికి వదిలేశారని, ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి చొరవతో ఆయన అధ్వర్యంలో పట్టణంలోని ఆయా వార్డుల్లో మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. మురుగు కాలువలు, వాటర్ ట్యాంక్, మంచినీటి సరఫరా కోసం పైప్ లైన్ల నిర్మాణంతో అభివృ ద్ధిలో దూసుకుపోతుంది. జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపాలిటీ పట్టణంతోపాటు కొత్తగా ఏర్పడిన కాలనీలు కూడా అభివృద్ధి చెందుతు న్నాయన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుల్లో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ల డంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా హెచ్ఎండిఏ నిధులు ప్రత్యేకంగా తీసుకొచ్చి అభివృద్ధి పనులను పూర్తి చయనున్నట్లు బర్రె జహంగీర్ తెలిపారు. ఆయన వెంట ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, సిరిపంగ నాగరాజ్, ఎండి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండలంలోని బూరుగడ్డ గ్రామంలో ప్రభుత్వం నిర్మిస్తున్న వ్యవసాయ యూనివర్సిటీ నిర్మాణం కోసం ప్రభుత్వం పేదల ఆధీనంలో ఉన్న భూములను తీసుకుంటుందని ఆ భూములకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించి భూములను తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వ్యవసాయ యూనివర్సిటి నిర్మాణం వల్ల కోల్పోతున్న భూములను ఆయన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వంద ఎకరాలకు పై చిలుకు ఉన్న ప్రభుత్వ భూమిని బడుగు,బలహీనవర్గాలకు చెందిన 50 మందికి పైగా రైతులు గత 70 సంవత్సరాలుగా సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు.వ్యవసాయ యూనివర్సిటి పేదల ఆధీనంలో ఉన్న భూమిలో నిర్మాణం చేపట్టాలని ఇటీవల అధికారులు సర్వే చేశారని అన్నారు. ఎలాంటి ఆధారం లేని రైతుల భూములను ప్రభుత్వం తీసుకుంటే మార్కెట్ రేటు ప్రకారం రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రైతాంగానికి వ్యవసాయ యూనివర్సిటిలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.రైతులతో ప్రభుత్వం, అధికారులు చర్చించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాన్ని, రైతుల అభిప్రాయాన్ని తీసుకుని స్పష్టమైన లిఖితపూర్వకమైన హామీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్,మండల అధ్యక్షులు రాములు, నాయకులు ఆవుల సైదులు పాల్గొన్నారు.

### పార్టీ కోసం పరితపించే నాయకుడు

## నాగం సుధాకర్ రెడ్డికే మళ్ళీ మండల అధ్యక్ష పదవిని ఇవ్వాలి

### మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం సుధాకర్ రెడ్డి కే మరోసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెడ తిరుమల్ రెడ్డి అధిష్టానాన్ని, జిల్లా సీనియర్ నాయకులను కోరారు.ఆదివారం మండల పరిధిలోని దిర్శనపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న స్థానిక ఎమ్మె ల్యే ఎన్నో అక్రమ కేసులు పెట్టినా వాటిని సైతం తట్టుకొని పార్టీ కోసం పని చేసి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరిని ఏకం చేసి ముందుకు సాగిన, నిరం తరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలిసి పని చేసేలా స్ఫూర్తిని నింపుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా పార్టీ కోసం పనిచేసిన నిజాయితీగల అసలైన నాయకు డు నాగం సుధాకర్ రెడ్డి అని, అలాంటి నాయకత్వ లక్షణాలు కలిగిన వ్యక్తియే పార్టీ అభివృద్ధికి కృషి చేయగలడని, కావున మరొకసారి మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని పార్టీ కోసం పరితపించే నాగం సుధాకర్ రెడ్డికే ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని, జిల్లా సీనియర్ నాయకులను తిరుమల్ రెడ్డి కోరారు.

## స్వామివారిని దర్శించుకున్న సమాచార హక్కు చట్టం కమిషనర్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : పి.వి.శ్రీనివాస్ సమాచార హక్కు చట్ట కమిషనర్ తెలంగాణ కుటుంబ సమేతంగా శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థం రాగా వారికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పూల మొక్కతో ఆహ్వానం పలికారు. సాంప్రదాయ దుస్తులతో ఆలయ సాంప్ర దాయ ప్రకారం అర్చకులు స్వాగతం పలికారు. ఆయన స్వయంభు పంచనారసింహస్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందించి, అనంతరం వేద మండపంలో వారికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట దేవస్థానం డిప్యూటీ భాస్కర్ శర్మ ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు ఆయనకు అభినందనలు తెలిపిన వీరిలో సీనియర్ జర్నలిస్టు కైరం కొండ నవీన్ కుమార్, లింగాల సుధాకర్, గోర్ల నవీన్, విజయ్, కిరణ్, రామ్ రెడ్డి ఉన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



మునగాల, మేజర్‌న్యూస్ : వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయం లో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూ స్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక పత్రిక ప్రకట నలో తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని అన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి తమ విలువైన ప్రాణాలను తీసుకోవద్దన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,కారు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాలు వారి జీవితాలను తలకిందులు చేస్తాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం బాధ్యతగా భావించాలన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కు హనుమాన్ జయంతి ఆహ్వాన పత్రిక అందచేత



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి దేవాలయం నందు ఆంజనేయస్వామి వారి జయంతి పురస్కరించుకుని జయంతిలో పాల్గొనాలని కోరుతూ ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్యగౌడ్, మండల అధ్యక్షుడు మేళ్లచెర్వు ముక్కంటిలు ఆదివారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలసి ఆహ్వాన పత్రికను అందచేశారు.

సూర్య


## ఏరియా ఆసుపత్రిలో

# వైద్యులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్‌: పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులతో ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ఇండ్రస్టీయల్ ఏరియా కావడంతో నియోజకవర్గంలోని కార్మికులు, పేదలు, పరిసర ప్రాంత ప్రజలు అధికంగా ఏదో ఒక సమస్యతో ఏరియా ఆసుపత్రికి వస్తుంటారు కావున నిత్యం అందుబాటులో ఉంటూ వైద్యసేవ చేయాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని, వైద్యులు ఎవరైనా సమయపాలన పాటించకపోయిన, విధుల సమయంలో హాస్పటల్‌లో లేకపోయిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. శానిటైజేషన్ విషయంలో కూడా నిత్యం శుభ్రం చేస్తూ హాస్పటల్‌కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు రాకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. జిల్లాలోనే మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి అత్యధికంగా ప్రజలు వచ్చే ప్రభుత్వ ఆసుపత్రి అని ఇక్కడే అత్యధికంగా ప్రతి నెల డెలివరీలు, సర్జరీలు జరుగుతున్నాయి అంటే ఇది సామాన్యమైన విషయం కాదని ఈ విషయంలో వైద్యులను అభినందిస్తున్నాము అన్నారు. అలాగే సామాజిక బాధ్యతతో పేద ప్రజలకు తమ వైద్యసేవలను అందిస్తూ ఏరియా ఆసుపత్రిలో వైద్యం అంటే ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా ఉందనే విధంగా ఉండాలన్నారు. అనంతరం హాస్పటల్ అంతా సందర్శించి రోగులు, ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని హాస్పటల్‌లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో

# వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి



మునగాల, మేజర్‌న్యూస్ : తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే తెలంగాణ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లోను వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేకపై తెలంగాణ పంచాయతీరాజ్ మంత్రి సీతక్క స్పందించి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కకు పలుసార్లు ప్రత్యేకంగా కలిసి తాను తమ సంఘాల నేతలు విజ్ఞప్తి చేసినట్లు భారత వికలాం గుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడించారు ఈ మేరకు ఆదివారం మునగాల మండలం కలకోవ లో నిర్వహించిన సంఘం మునగాల మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి తెలంగాణలో 30 లక్షల మంది వికలాంగులు పడుతున్న బాధలు కనిపించ కుండా పోవడం బాధాకరమని తెలంగాణ వికలాంగులు పడుతున్న బాధలు చూసి తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు కె.సెల్వపెరుంతగై తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సమస్యలు పరిష్కరించి వికలాంగులకు పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి లేఖ రాయడంతోనే తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సమస్యలు పట్టించుకోని అసమర్ధ ముఖ్యమంత్రిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రకు ఎక్కాడని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు రాసిన లేఖను చూసైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకొని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలం గాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించడంతోపాటు అసెంబ్లీ ఎన్ని కల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు వెంటనే ముందుకు రావాలని ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆమె మేరకు వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచడంతోపాటు ఆర్టీసీల వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమించాలని రాష్ట్రంలో వికలాంగులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు రాష్ట్రంలో వికలాం గుల అట్రా చితి చట్టం 2016 సమర్ధవంతంగా అమలు చేయాలని ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయని ప్రభుత్వ అధికారులను ఉద్యోగం నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదనమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం సంఘం జిల్లా యువజన విభాగం నాయకులు గుంటి శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ సంఘ మహిళా నాయకురాలు పాల బిందెల శ్వేత తూర్పాటి చిన్న వెంకన్న పెద్ద వెంకన్న భువనగిరి భద్రయ్య బండారు నాగరాజు మద్దెల గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఎంపిక కొరకు రాతపరీక్ష

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః రేషన్‌డీలర్ల ఎంపిక కొరకు పట్టణంలోని కెఎన్‌ఎమ్ డిగ్రీ కళాశాల నందు ఆదివారం రాత పరీక్షను నిర్వహించారు. కాగా రాత పరీక్షను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పరిశీలించారు. రేషన్ డీలర్ల కొరకు 336 మంది దరఖాస్తు చేసుకోగా రాత పరీక్షకు 305 మంది హజరు కాగా 31 మంది గైర్హాజరైనట్లు అధికారులు పేర్కొన్నారు.



# మంత్రి తుమ్మలను కలిసిన ఉమ్మడి నల్గొండ డిసిసిబి చైర్మన్ కుంభం



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా సహకార సంఘంలో సభ్యత్వం కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా త్వరితగతిన అందేలా చూడాలని, సబ్సిడీ పై ఎరువులు విత్తనాలు ఇచ్చేలా చొరవ చూపాలని విన్నవించారు. వీటితోపాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు 50% సబ్సిడీతో రుణాలు అందేలా ప్రణాళిక సిద్ధం చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విన్నవించారు. తన నల్లగొండ డిసిసిబి బ్యాంకు లాభాలను, రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. వీటన్నింటిని విన్న మంత్రి సానుకూలంగా స్పందించి సహకార సంఘాల బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన చిట్టిపోలు ప్రశాంతి ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందిగా ఆమెకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి సహకారంతో మంజూరైన 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిరసు ఇద్దయ్య, బోయపల్లి స్వామి, దేవరకొండ అనంతచారీ, మాజీ ఉప సర్పంచ్ లు రుద్రారపు శ్రీను, ఆవుల రమేష్, నాయకులు మామిడి నాగేష్, చుక్క గణేష్, రొండి వెంకన్న, రుద్రారపు లక్ష్మణ్, దేశపాక శ్రవణ్,కొండ వెంకన్న, మెట్టు పరమేష్, మామిడి ప్రశాంత్, బక్కతట్ల యాదయ్య, చోల్లేటి సాయిరాం, కొత్త నాగరాజు, వరికుప్పల ఎల్లయ్య, లోడే రమేష్, దేవరకొండ సుదర్శన్, మామిడి స్వామి, ఈరమల్ల దయాకర్, మామిడి నాగరాజు, రుద్రారపు చందు, రొండి ఎట్టయ్య, గండికోటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన మోటే తిరుమలయ్య కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఆదివారం హాజరై వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన వెంట నాయకులు ఉన్నారు.

